కంట్రోలర్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

భూపతిరెడ్డి పార్థివ దేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, నవంబర్ 23: ఆత్మహత్యకు పాల్పడిన ఆర్టీసీ కంట్రోలర్ భూపతిరెడ్డి కుటుంబాన్ని శనివారం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పరామర్శించారు. మండల పరిధిలోని రంగంపల్లిలో కంట్రోలర్ భూపతిరెడ్డి పార్థివదేహం వద్ద ఆయన పుష్పాలు ఉంచి నివాళులర్పించారు. కంట్రోలర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. కంట్రోలర్ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మాజీ ఎంపీపీ అరవిందరావు, సీనియర్ నాయకులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.

రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు

కులకచర్ల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో వాసూచంద్ర

కులకచర్ల, నవంబర్ 23: ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని ఆర్డీవో వాసూచంద్ర అన్నారు. శనివారం కులకచర్లలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన సమాచారం తనకు అందించడం లేదని తహసీల్దార్ మురళీధర్ ఆర్డీవోకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల నుంచి గొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్‌లో నమోదు చేయాలని సూచించారు. ధాన్యం సేకరించిన సమాచారం తహసీల్దార్‌కు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అనంతరం కులకచర్ల బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి వివరాలను ఎంఈవో అబీబ్‌హైమద్‌ను అడిగి తెలుసుకున్నారు. కులకచర్ల కస్తూర్బాగాంధీ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలో ఉన్న సమస్యలను ఎస్‌వో దేవిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు తాగడానికి ఫిల్టర్ వాటర్ సరఫరా చేసేలా చూడాలని పలువురు ఆర్డీవోను కోరారు. స్పందించిన ఆర్డీవో ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం శోభ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సర్వే వివరాలు సక్రమంగా నమోదు చేయాలి



సర్వే వివరాల నమోదును పరిశీలిస్తున్న ఎంపీడీవో రాజమల్లయ్య

మర్పల్లి, నవంబర్ 23: మండల పరిధిలో చేపట్టిన ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను సక్రమంగా నమోదు చేయాలని ఎంపీడీవో రాజామల్లయ్య అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పల్లెల్లో చేపట్టిన సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎలాంటి తప్పులు లేకుండా సర్వే వివరాలు నమోదు చేయాలని ఆపరేటర్లకు సూచించారు. ఇంకా సర్వే కొనసాగుతున్నదని, ఇప్పటివరకు సేకరించిన వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీకాంత్, గోపాల్ పాల్గొన్నారు.

మెనూ పాటించాల్సిందే..

◆ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి ◆ నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు ◆ సబ్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్

కొడంగల్ : బొంరాస్‌పేట జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ ఉమా శంకర్‌ప్రసాద్

బంట్వారం(కోట్‌పల్లి): మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో రాములు

కొడంగల్, నవంబరు 23: ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ సూచించారు. శనివారం బొంరాస్‌పేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనానికి ఉపయోగిస్తున్న బియ్యం, ఇతర సరుకులు, రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. తాగునీటి ఏర్పాట్లు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తహసీల్దార్ విజయ్‌కుమార్‌తో కలిసి మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

బంట్వారంలో..

బంట్వారం(కోట్‌పల్లి): ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం ప్రతి రోజూ వంటలు వండాలని ఎంపీడీవో రాములు, ఎంఈవో వెంకటేష్వర్ రావు సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం వారు స్థానిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి ఉపయోగించే బియ్యం, ఇతర సరుకులను పరిశీలించారు. ఒక బస్తాలో నాసిరకం బియ్యం ఉండడంతో వాటిని వాడరాదని సూచించారు. ఈ బియ్యానికి బదులు వేరే బియ్యం ఇస్తామన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనం కోసం నాణ్యమైన బియ్యాన్నే వాడాలని సూచించారు.

కోట్‌పల్లిలో..

పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించించాలని కోట్‌పల్లి ఎంపీడీవో డానియల్ పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో మధ్యాహ్న భోజన కమిటీలను ఏర్పాటు చేసి, ప్రతి రోజూ వారు వాటిని పరిశీలించి, ముందు భోజనం చేసి విద్యార్థులకు అందించాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన కమిటీ సభ్యులు ఎంఈవో చంద్రప్ప, ఆర్ఐ భాగ్యలక్ష్మి, యూనిస్ తదితరులు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో భోజనం చేశారు.

పౌష్టికాహారం అందించాలి

దోమ: ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం మంచి పోషకాలతో అందించేలా ప్రధానోపాధ్యాయులు, నిర్వాహకులు కృషి చేయాలని తహసీల్దార్ పురుషోత్తం, ఎంపీడీవో మహేశ్‌బాబు అన్నారు. మండల పరిదిలోని ఊటుపల్లి యూపీఎస్ పాఠశాలను వారు సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం వారు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

తాండూరు రూరల్ : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తాండూరు ఎంపీడీవో విశ్వప్రసాద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని బిజ్వార్ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు గుణాత్మక విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులకు రాయడం, చదవడం కచ్చితంగా రావాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం తదితరులు ఉన్నారు.

దోమ : ఊటుపల్లి పాఠశాలలో విద్యార్థులతో పాటు మధ్యాహ్న భోజనం చేస్తున్న అధికారులు

తాండూరు రూరల్ : బిజ్వార్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంపీడీవో విశ్వప్రసాద్

రేపు కార్తిక దీపారాధన

కులకచర్ల, నవంబర్ 23: చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్ ఓంకారేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 25న కార్తిక మాసం సందర్భంగా దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పూజారి మఠం రాజశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పరిగి మార్కెట్ కమిటీ ఎన్నిక

పరిగి, నవంబర్ 23: పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. చైర్మన్‌గా పరశురాంరెడ్డి, వైస్ చైర్మన్‌గా సయ్యద్ అయూబ్ హుస్సేన్, డైరెక్టర్లుగా వీరేశం రాజవంశీ, కే.రమేశ్, కౌకుంట్ల రమేశ్, రవినాయక్, శశికళ,ప్రభాకర్‌రెడ్డి, శాంతకుమార్, బందెయ్య, నర్సింహులు, సంగయ్య, శివారెడ్డిని నియమించారు.

మున్సిపల్ మాజీ చైర్మన్ మృతికి సంతాపం

వికారాబాద్, నవంబర్ 23: తాండూరు మున్సిపల్ మాజీ చైర్మన్ నాగారం నర్సింహులు మృతిపై హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ శనివారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాండూరు పట్టణంలో నర్సింహులు చేసిన సేవలను కొనియాడారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ధారూరు, నవంబర్ 23: అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ధారూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని కుమ్మరిపల్లి బోజ్యానాయక్ తండాకు చెందిన వర్త్య పండరి (34) గ్రామంలో వ్యవసాయం పనులు చేసుకుంటూ.. హైదరాబాద్ నగరంలోని హైటెక్ సిటీలో పార్కింగ్ సబ్ కాంట్రాక్టర్‌గా జీవనం కొనసాగిస్తున్నారు. శుక్రవారం కుమ్మరి పల్లి బోజ్యానాయక్ తండాకు పొలం పనుల నిమ్మితం వచ్చాడు. మధ్యాహ్నం ఆయనకు కుటుంబ సభ్యులు ఫోన్ చేస్తే సొంతూరుకు వచ్చినట్లు చెప్పాడు. తిరిగి రాత్రి ఫోన్ చేస్తే స్విచాఫ్ వచ్చింది. ఉదయం తండా కొత్త చెరువు వద్ద మృతదేహం లభ్యమైంది. గుర్తు తెలియని వ్యక్తులు పండరిని కొట్టి చంపారని మృతుడి భార్య ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఘనంగా సత్యసాయి బాబా జయంతి వేడుకలు

కొడంగల్‌లోని ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న శ్రీ సత్యసాయి భజన మండలి సభ్యులు

కొడంగల్, నవంబర్ 23: నియోజకవర్గ పరిధిలో సత్యసాయి బాబా జయంతి వేడుకలను సత్యసాయి భజన మండలి సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ.. కొడంగల పరిధిలోని సత్యసాయి భజన మండలి సేవా సంఘాన్ని ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి నెలా క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందజేస్తున్నామన్నారు. అలాగే ఉచిత క్యాన్సర్ శిబిరంలో 157 మందికి చికిత్సలు అందించామన్నారు. ప్రతి నెల నేత్ర పరీక్షల వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. 30 మంది నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రతి గురువారం 200 మందికి భోజనం అందజేస్తున్నామన్నారు. అనంతరం సాయంత్రం పట్టణంలో బాబా పల్లకి సేవను చేపట్టారు.

మోదీ సర్కార్‌కు వ్యతిరేకంగా 26న నిరసన



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహిపాల్

వికారాబాద్, నవంబర్ 23 : నరేంద్ర మోదీ సర్కార్, కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 26న నిర్వహించే కార్యక్రమాల్లో రైతులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో రైతు కార్మిక సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో రైతులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వివిధ సంఘా నాయకులు మహేందర్, గోపాల్‌రెడ్డి, పీర్ మహ్మద్, కృష్ణ, రామకృష్ణ, మల్లేశ్, రాములు, చంద్రయ్య, బుగ్గప్ప, వెంకటయ్య, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

విద్యార్థులతో ఉపాధ్యాయులు

ధారూరు, నవంబర్ 23: విద్యార్థులు చిన్నప్పటి నుంచి క్రమశిక్షణతో బాగా చదువుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింహులు అన్నారు. శనివారం ధారూరు మండల పరిధిలోని గడ్డమీది గంగారం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. అంతకు ముందు పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మహేశ్వరి, మాజీ ప్రర్పంచ్ అమర్‌నాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టీఎంటీఎఫ్ నియోజకవర్గ కమిటీ ఎన్నిక

నియోజకవర్గ కమిటీ సభ్యులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా కమిటీ నాయకులు

పరిగి, నవంబర్ 23 : టీఎంటీఎఫ్ పరిగి నియోజకవర్గ కమిటీని ఎన్నుకున్నారు. శనివారం పరిగిలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా నరేందర్, గౌరవ అధ్యక్షుడిగా రాములు, ఉపాధ్యక్షుడిగా బి.సుధాకర్, మహిళా ఉపాధ్యక్షురాలిగా బాలమణి, కోశాధికారిగా బి.నర్సింహులు, అసోసియేట్ అధ్యక్షుడిగా కె.జంగయ్య, కార్యదర్శులుగా రాజేందర్, ఆంజనేయులు, కృష్ణ, బి.కృష్ణ, బి.నర్సమ్మ, చెన్నయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా బుచ్చయ్య, మెంబర్‌గా శ్రీనివాస్, మీడియా కన్వీనర్‌గా వెంకటప్రసాద్, లక్ష్మీనరసింహ, సలహాదారులుగా నర్సింహులు, అంజయ్య ఎన్నికయ్యారు.

వాటర్ ట్యాంక్‌ల నిర్మాణానికి స్థల పరిశీలన

వాటర్ ట్యాంకు నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్

పరిగి, నవంబర్ 23 : అమృత్ 2.2 నిధులతో 14లక్షల లీటర్ల సామర్థ్యంతో పరిగి పట్టణంలోని పలు వార్డుల్లో వాటర్ ట్యాంకుల నిర్మాణానికి శనివారం మున్సిపల్ చైర్మన్ అశోక్ స్థలాలు పరిశీలించారు. భవిష్యత్తులో నీటి ఇబ్బంది కలగకుండా చూసేందుకు అవసరమైన మేరకు వాటర్ ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, నాయకులు ఎర్రగడ్డపల్లి కృష్ణ, తాహెర్‌అలీ, పురపాలక సంఘం అధికారి సంపత్‌కుమార్, ఆయా కాలనీవాసులు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

బషీరాబాద్, నవంబర్ 23: తెలంగాణలోని నావంద్గి నుంచి కర్ణాటక రాష్ట్రం హల్‌కోడ్ వరకు రూ.1.15 కోట్లతో చేపట్టనున్న రోడ్డు పనులకు శనివారం కర్ణాటక వైద్య, విద్యా శాఖల మంత్రి శరణ్‌ప్రకాశ్ రుద్రప్ప, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో తెలంగాణ, కర్ణాటక నాయకులు పాల్గొన్నారు.

ప్రజాపాలనపై సన్నాహక సమావేశం

సమావేశానికి హాజరైన పంచాయతీ కార్యదర్శులు

తాండూరు రూరల్, నవంబరు 23: ప్రజాపాలన దినోత్సవాన్ని విజయవంతం చేసేలా పంచాయతీ కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలని తాండూరు ఎంపీడీవో విశ్వప్రసాద్ అన్నారు. శనివారం ప్రజాపాలనపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఈ నెల 26న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆయా గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని తెలిపారు. ఏడాది పాలనపై ప్రజలకు వివంచాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఏపీఎం నరోత్తంరెడ్డి, పలువురు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ పార్కు పనులు ప్రారంభం

పరిగి, నవంబర్ 23: మండల పరిధిలోని జాఫర్‌పల్లి సమీపంలో రూ.4కోట్లతో ఏర్పాటు చేయనున్న అర్బన్ పార్కు పనులను శనివారం ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం మాడల్ స్కూల్‌లో ఏర్పాటుచేసిన విద్యార్థుల మాక్ పోలింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, విజేతలకు బ్యాడ్జీలు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ ఆనంద్‌రావు, అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ ప్రతిమ, మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, సెక్షన్ ఆఫీసర్ భీమ్లానాయక్, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

దోమ : మండల పరిధిలోని దిర్సంపల్లిలో 91మంది లబ్ధిదారులకు శనివారం ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అంతకు ముందు దోమ నుంచి వయా మోత్కుల కుంట తండా మీదుగా గొట్ల చెల్కతండా వరకు రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించే బీటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహేశ్‌బాబు, డిప్యూటీ తహసీల్దార్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

కులకచర్ల, నవంబర్ 23: మండల పరిధిలోని తుపాకులతండా, గండిచెరువుతండాలో కార్తిక మాసం సందర్భంగా విద్యార్థులు వన భోజనాలు చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్లు పోయినవి

V. వేణుగోపాల్, వృత్తి: రైటర్ట్ టర్కీగి, S/o V. సారంగపాణి, H.No: 219/A, G.N. మాదా స్ట్రీట్, తిరుపతి చిత్తూరు జిల్లా. 517501. తారామతిపేట గ్రామం, హయత్‌నగర్ మండలం (Old), అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని సర్వే నెంబర్లు: 256/ఆ, 262/ఇ, 263/ఇ లోని ప్లాట్ నెంబర్: 28 లోని, 200 గజాల ప్లాట్ యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్స్ నెంబర్లు: 3469/2004, 10289/2007 లు తారామతి పేట్ నుండి అబ్దుల్లాపూర్‌మెట్ వెళ్తుండగా ఎక్కడో పడిపోయినవి. దొరికినవారు క్రింది ఫోన్ నెంబర్లకు తెలుపగలరు. 9949060715, 8008044353.

SHOP FOR SALE

★తాండూరు పట్టణంలో గాంధీచౌక్ స్వర్ణకార మార్కెట్ ఘనాపూర్ వార్డునందు 12 x 20 - 10 x 20 రెండు షాపులు అమ్మకానికి కలవు. సంప్రదించండి: 9701017002 / 8978747184.
NT-338805

పేరు మార్పు

★నేను, E.లావణ్య, W/o. E.ప్రభాకర్ గౌడ్, R/o. షాద్‌నగర్. నా పేరు అనగా G.శశికళ, D/o. G.పెంటయ్య, R/o. వికారాబాద్ స్కూల్ రికార్డ్స్ ప్రకారంగా ఉన్నది. నా వివాహం అనంతరం నా పేరు E.లావణ్య, W/o. E.ప్రభాకర్ గౌడ్, R/o. షాద్‌నగర్‌గా మార్చబడినది. కావున, ఇకపై నా పేరును E.లావణ్యగా పిలువబడుతుందని పత్రికాముఖంగా ప్రజలందరికీ తెలియజేయడమైనది.
NT-326819

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న ట్రెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS

పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.

ప్రకటనల విభాగం సెల్: 80966 77655

వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962